తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
26 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :



## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు సహకరించండి

**ఎమ్మెల్యే సంజీవరెడ్డిని కోరిన జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్**

**నారాయణఖేడ్ నవంబర్ 26 (జనం సాక్షి)**

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలో కలిసి కల్లుగీత కార్మికుల సమస్యలపై చర్చించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో .బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయుటకు సహకరించాలని 9లో..

# ప్రజావాణిలో 80 అర్జీలు

- ప్రజావాణి అర్జీలను పరిశీలించి పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి






పరిష్కరించాలన్నారు. సోమవారం ప్రజావాణిలో 80 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఆయా దరఖాస్తులపై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి అయినందున పూర్తిచేసిన డేటాను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ నెల 30 వ తేదీ లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు ఉంటే పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల ద్వారా మాప్ అఫ్ రౌండ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎనిమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్‌లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ది శాఖ ద్వారా అన్ని గ్రామపంచాయతీలలో నేడు (మంగళవారం) ప్రజా విజయోత్సవాలు నిర్వహించి ఈ.జి.ఎస్ పనులు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. 9లో..

## సర్వే వివరాలు తప్పులు లేకుండా

# ఆన్ లైన్ నమోదు చేయాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ధన్వాడ మండల పరిషత్ కార్యాలయం ,తాసిల్దార్ కార్యాలయం మండల మహిళా సమాఖ్య కార్యాలయంను కలెక్టర్ సోమవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు.ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని అన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా



సూచించిన అంశాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు.ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ధన్వాడ లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ ను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండి పెట్టాలని ఏజెన్సీ వారికి సూచించారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల తీరుపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీని టర్మినేట్ చేసి ఇతరులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట డీఎస్ఓ, డి. ఎం. సివిల్ సప్లై అధికారి తాసిల్దార్, అధికారులు ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై

# వాగ్వివాదం

- డంపింగ్ యార్డ్ తో గ్రామ ప్రజలు అనారోగ్యం
- డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 25 (జనంసాక్షి)**

సంగారెడ్డి మండలంలోని ఫసల్ వాది గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై పోలీసులకు గ్రామ ప్రజలకు మధ్యన వాగ్వివాదం చోటు చేసుకుంది. సోమవారం సంగారెడ్డి పట్టణం ఫసల్వాది గ్రామంలోని



దంపు యార్డు వలన గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారని అనేకసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోకపోగా మరొక దంపు యార్డు నూతనంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారు. దీంతో గ్రామస్తులు పార్టీలకు అతీతంగా చిన్న,పెద్ద అందరూ కలిసి ఏకధాటిగా అడ్డుకున్నారు. దీంతో పోలీస్ బలగాలతో గ్రామ ప్రజలు వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా పట్న మాణిక్యం మాట్లాడుతూ ఫసల్వాది గ్రామంలో ఇప్పటికే డంపింగ్ యార్డ్ కొనసాగుతుండగా మరొకటి ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికే గ్రామ ప్రజలు డంపింగ్ యార్డ్ వాసనతో రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఫసల్వాది గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయనీయమని కరాకండిగా చెప్పారు. అనంతరం ప్రజావాణిలోని అధికారులకు గ్రామంలోని దంపు యార్డు ఆపాలని వినతిపత్రం అందజేశారు. పట్నం మాణిక్యంతో పాటు గ్రామ యువత,గ్రామ పెద్దలు,మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**వనపర్తి జిల్లా బ్యూరో నవంబర్ 25 (జనంసాక్షి)**

సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకే ప్రభుత్వం మెస్ చార్జీలను 40% పెంచిందని, కాబట్టి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే దిశగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్ చార్జీలను 40% ప్రభుత్వం పెంచిందన్నారు. కాబట్టి ఫుడ్ పాయిజన్ జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, వార్డెన్లపై ఉందన్నారు. ముడి సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్లు పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రల శుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలతో మెనూ సిద్ధం చేయాలన్నారు. పప్పులు, ఇతర దినుసుల



నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆర్వో ప్లాంట్ల పనితీరును పరిశీలించాలని, సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడుసార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీఎచ్ పాఠశాలను సందర్శించిన నర్వ తహసీల్దార్

**నర్వ (జనంసాక్షి):**
నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ మల్లా రెడ్డి సందర్శించి విద్యార్థులకు వండిపెట్టే బియ్యం నాన్యతాను పరిశీలించారు. పురుగులు లేని బియ్యం ఉపయోగించి అన్నం వండాలని మంచి లేత కూరగాయలు, ఫ్యూరిఫైడ్ నూనెలు వాడాలని, నాణ్యత పాటించాలని వంటలపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని మధ్యాహ్న భోజనం విషయంలో ప్రభుత్వం సీరియస్గా ఉందని వంట కార్మికులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వంటలు వండాలని, అప్పుడప్పుడు వంటగాదిని పరిశీలించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యంఈఓ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ బాలరాజు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నాణ్యమైన భోజనం వడ్డించాలి

### మదనాపురం ఎంఈఓ ఫరూక్ హుస్సేన్

**వనపర్తిన, వంబర్ 25 (జనంసాక్షి):**
మండలములోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వడ్డించాలని మదనా పురం ఎంఈఓ షేక్ ఫరూక్ హుస్సేన్ సూచించారు. సోమవారం వనపర్తి జిల్లా పరిధిలోని మదనాపురం మండల వనరుల కేంద్రంలో జరిగిన ప్రధాన ఉపాధ్యాయుల, వంట నిర్వహకుల సమావేశములో ఎంఈఓ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ సమావేశం నిర్వహిస్తున్నామని, పలు సూచనలు చదివి వినిపించారు. ప్రతి ఒక్క వంట ఏజెన్సీకలెక్టర్ ఆదేశాలను అమలు పరిచే విధంగా ప్రధాన ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని కోరారు. ఈ సమావేశములో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మద్దిలేటి, లక్ష్మి నారాయణ గుప్త, ఇంఛార్జి ప్రధాన ఉపాధ్యాయులు వీరేశం, ఎంఆర్పీలు, ఎంఐఎస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు

**వనపర్తి బ్యూరో నవంబర్ 25( జనంసాక్షి)**
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ



మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 42 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నాణ్యతలో రాజీ పడవద్దు

### ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్

**కృష్ణ, నవంబర్ 25 (జనం సాక్షి)**
మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సి, మండల-ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్, మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి. మధ్యాహ్న భోజన బియ్యాన్ని శు భ్రం పరచలని విధానాన్ని పరిశీలించారు. పాఠశాలకు ఎంఈఓ, స్పెషల్ టీం సందర్శించి వంట గది పరిశుభ్రత, బియ్యం, వంటను మెనూ ప్రకారం చేశారో లేదో అని పరిశీలించారు. అనంతరం వంటవారితో ఉపాధ్యాయులతో సమావేశమై మధ్యాహ్న భోజనం వండే



విషయంలో పరిశుభ్రతలో, బియ్యం నాణ్యతలో, విద్యార్థులకు వడ్డించడంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం (హైజీన్గా) అందించడంలో అప్రమత్తంగా ఉండాలని ఇందుకు, ప్రధానోపాధ్యాయులు, వంటవారిని అప్రమత్తం చేయాలనీ, వారే తగు బాధ్యత వహించాలసి వస్తుందని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు, వంట కార్మికులకు సూచించారు. అనంతరం ఈ ప్రత్యేక అధికారుల స్పెషల్ డ్రైవ్ ద్వారా కృష్ణ మండలంలోని కృష్ణ, మారుతీ నగర్, ఆలంపల్లి, కురుమూర్తి, ఖాన్ దొడ్డి, తదితర పాఠశాలలో పరిశీలించినట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కున్సీ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, నరసింహులు, ప్రైమరీ స్కూల్ హెచ్ ఎమ్ నల్లే శివరాజు, ఉపాధ్యాయులు రమేష్, నరేందర్, ఖాసిం అలీ, నరసింహులు, ఉష, భారతి, పద్మాలత, అనిత, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి క్యాంప్ ఆఫీసులో చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి

**పెబ్బేరు నవంబర్ 25 (జనం సాక్షి)**
పెబ్బేరు మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల లబ్ధిదారులందరికీ చెక్కులను సోమవారం వనపర్తి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి పంపిణీ చేశారు. కంచిరావుపల్లి, రంగాపురం, తోమాల పల్లి, పెబ్బేరు, అయ్యవారిపల్లి, పెంచికలపాడు గ్రామాల బజార్లకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి యువ నాయకులు రంజిత్ కుమార్ తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, దయాకర్ రెడ్డి బుర్రమోని రాములు మాజీ డైరెక్టర్ రాములు



కంచిరావుపల్లి గ్రామ అధ్యక్షుడు రాములు, యువ నాయకులు వినయ్, నరేష్ పురుషోత్తం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో తరగతిలోనే మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన ఎరుకలి మహేష్

**ఖిల్లా ఘనపురం నవంబర్ 26 (జనం సాక్షి)**
ఘనపురం మండల కేంద్రంలోనికి చెందిన ఎరుకలి మహేష్ పంచవతి పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఇటీవలే వనపర్తిలో జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ గేమ్స్లో భాగంగా 300 మీటర్ రన్నింగ్, 50 మిటర్ రన్నింగ్, స్టాండింగ్ బ్రాండ్ జంపు లలో ఈ 3 విభాగాలలో తనా ప్రతిభ కనబర్చి 3 గోల్డ్ మెడల్స్ను సంపాదించుకున్నాడు. రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్



ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి దృష్టి తీసుకెళ్లగా సోమవరం వనపర్తి ఎమ్మాల్యే క్యాంప్ కార్యాలయంలో గోల్డ్ మెడల్స్ సాధించిన మహేష్ను శాలువతో సత్కరించి అభినందించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ.. ఊరికి, తల్లి తండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని అని సూచించారు. అలాగే మంచిర్యాలలో డిసెంబర్ ఒకటో తేదీన జరగబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్లో కూడా మంచి ప్రతిభ కనబర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి ,మున్సిపల్ చెర్మన్ మహేష్, ఆగారం ప్రకాష్, రవి నాయక్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తహశీల్దార్ సురేష్

**మాగనూర్ నవంబర్ 25 (జనం సాక్షి)**
ఫుడ్ పాయిజన్ తో అట్టుడికిన మాగనూరు ఉన్నత పాఠశాల పై అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టారు.సోమవారం తహశీల్దార్ సురేష్ కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా భోజనాలు ఏర్పాటు చేసి మధ్యాహ్నం 12:30 విద్యార్థులకు భోజనాలు చేయించారు. విద్యార్థులతో కలిసి తహశీల్దార్ భోజనం చేశారు. అలాగే మాగనూరులోనీ కే జి బివి పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల భోజనాల కార్యక్రమం, స్టాక్ లను తనిఖీ చేశారు.విద్యార్థుల భోజనం విషయంలో నిర్లక్ష్యం వహించ వద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకులు వాకిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ ట్రేడర్స్ షాప్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, నవంబర్ 25 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని.. నూతన శ్రీ హనుమాన్ ట్రేడర్స్ షాపును మల్లికార్జున్ ఆహ్వానం మేరకు, సోమవారం అలంపూర్ శాసనసభ్యులు విజయుడు ముఖ్య అతిథిగా హాజరై నూతన శ్రీ హనుమాన్ ట్రేడర్స్ షాప్ను ప్రారంభించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గజేందర్ రెడ్డి, ఆంజనేయులు, మునిస్వామి, రంగముని, రఘురెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ఆరోగ్యానికి ధ్యానం, వ్యాయామం అవసరం

### మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్



**పటాన్చెరువు నవంబర్ 25(జనం సాక్షి)**

మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం, శారీరక వ్యాయామం, సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు జీవన సమతుల్యతను కొనసాగించాలని.. తద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు సాగిపోవచ్చని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెంటార్లకు 'అవగాహన ద్వారా సాధికారత- మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స శిక్షణ' అనే అంశంపై సోమవారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహనను కల్పిస్తూనే, దాని బహుముఖ స్వభావాన్ని రాహుల్ ఆవిష్కరించారు. ఇది మన మనస్సు యొక్క కలయికగా ఆయన అభివర్ణిస్తూ, ఇందులో ఆలోచనలు, భావాలు, సామాజిక స్వభావాలు ఉంటాయన్నారు. ఇంటెలిజెన్స్ కోషెంట్ (ఐక్యూ), ఎమోషనల్ కోషెంట్ (ఈక్యూ), సోషల్ కోషెంట్ (ఎస్ క్యూ)ల గురించి వివరిస్తూ, వర్తమాన సమాజంలో ఈక్యూ, ఎస్ క్యూలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ఈ ప్రేమ్ వర్క్ ల ప్రకారం మానసిక ఆరోగ్యం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలని చెప్పారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సవాళ్లను గుర్తించడానికి, ప్రతిస్పందించడానికి తగిన నైపుణ్యాలు సమకూర్చుకునేలా అధ్యాపకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా రాహుల్ ఉపన్యసించారు. మానసిక కుంగుబాటుకు సంబంధించిన సంకేతాలు, లక్షణాలను గుర్తించడంలో అధ్యాపకులు అప్రమత్తంగా ఉండాలని, తగిన విధంగా స్పందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. గీతం ప్రాంగణం లోపల, వెలుపల ఉన్న సహాయక సేవలను విద్యార్థులకు ఎలా సూచించాలో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. శారీరక, విద్యా, ప్రవర్తన, భద్రత, అత్యవసర సంకేతాలతో సహ విద్యార్థి బాధపడుతున్నట్టు సూచించే కీలక సూచికలను రాహుల్ మండల్ వివరించారు. అధ్యాపకుల కోసం ఆయన ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికను అందించారు. విద్యార్థులతో కలగలుపుగా ఉండాలని, ముందే ఓ అభిప్రాయానికి వచ్చినట్టు కాకుండా సంభాషణలను ప్రారంభించాలని, స్వీయ-హాని లేదా ఆత్మహత్య ప్రమాదాన్ని అంచనా వేయాలని, అవసరమైనప్పుడు వృత్తిపరమైన సాయం పొందాలని విద్యార్థులను ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ఆచరణాత్మక వ్యూహాలతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు.. ఇద్దరికీ స్వీయ-సంరక్షణ, క్షేమం అభ్యాసాల ప్రాముఖ్యతను కూడా రాహుల్ వివరించారు.

# ఊరూరా..ఉపాధి హామీ పనుల జాతర

### ఎంపీడీఓ రాజశేఖర్



**న్యాల్ కల్, నవంబర్ 25, (జనం సాక్షి) :**

జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 26, మంగళవారంన తప్పనిసరిగా ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ కూలీలతో కలిసి రెండు రోజుల పాటు తప్పనిసరిగా పనులను ప్రారంభించాలని ఆదేశించారు. పనుల ప్రారంభోత్సవం రోజున జిల్లా, మండల ఉన్నతాధికారులు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఉపాధి హామీ పనులను కొనసాగించాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన శాఖా పరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు.



# ప్రజావాణిలో దరఖాస్తులు 62

**సిద్దిపేట టౌన్ నవంబర్ 25 (జనం సాక్షి)**

సోమవారం నాడు జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని,ఎంతో నమ్మకంతో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణికి వస్తారని అంతే నమ్మకంగా అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించినచో వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి లో భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 62 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి**
- **బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి**



**పీపనగండ్ల, నవంబర్ 26 (జనం సాక్షి)**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి.బాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో పీపనగండ్ల మండల కేంద్రంలో రైతులు కార్మికులకు కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రం విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను సవరించాలి,దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్ ను పెంచి విద్య,ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలి.నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022లో రద్దు చేయాలని వారన్నారు.ఉపాధి హామీ పథకం పట్టణాలకు విస్తరింప చేయాలి,210 రోజులకు పని దినాలను పెంచాలి,రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని వారు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తరింప చేయాలి 14 రకాల నిత్యవసర వస్తువులు చేర్చే దాని పరిధిని విస్తరించాలని వారు ఉన్నారు. దేశవ్యాప్తంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జరిగే వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, రైతు నాయకులు మిద్దె వెంకటయ్య, సంఘం వెంకట్ స్వామి, క్యాతం కురుమయ్య, మహేష్, ఆంజనేయులు, నక్క శీను, వెంకట్ స్వామి గౌడ్, మద్దిలేటి, బాల పీరు, కృష్ణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు

**నారాయణఖేడ్ : నవంబర్ 26 (జనం సాక్షి)**



దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారు. 1949లో ఇదే రోజున(నవంబర్ 26) భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఇవాళ్టికి 75 ఏళ్లు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారు. 1949లో ఇదే రోజున(నవంబర్ 26) భారత రాజ్యాంగానికి రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. అందుకే ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నవంబర్ 26ను నేషనల్ లా డే.. లేదా ..సంవిధాన్ దివస్‌గానూ పిలుస్తారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. దేశ ప్రజలందరికీ న్యాయం , స్వేచ్ఛ , సమానత్వం , సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 , నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అశ్వత్థ పత్రం పైన డా బి ఆర్ అంబేద్కర్ మరియు పార్లమెంట్, రాజ్యాంగ చిత్రం,జాతీయ చిహ్నం ఇలా చిత్రాలను నారాయణఖేడ్ కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివ కుమార్ వేయడం జరిగింది.

# ధూమపానం నిషేధం..అతిక్రమిస్తే రెండేళ్ల జైలు..!

### జిల్లా నియంత్రణ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి

**న్యాల్ కల్, నవంబర్ 25, (జనం సాక్షి) :**



బహిరంగ, జనసంచార, దేవాలయాలు, ప్రార్థనాలయాలు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో 100 మీటర్ల లోపు ధూమపానం నిషేధించబడిందని, అతిక్రమిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి, రెండేళ్ల పాటు జైలు తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ పర్యవేక్షకులు విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం న్యాల్ కల్ మండలంలోని మిర్జాపూర్ (బి) ఆరోగ్య కేంద్రం, న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్, కాకిజనవాడ, చాల్కి గ్రామాల ప్రధాన కూడలిల వద్ద పొగాకు నియంత్రణ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, స్థానిక యువతతో కలిసి ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఆయా కూడలిల వద్దన గల దుకాణాలను తనిఖీ చేశారు. చాల్కి కూడలి వద్ద ఓ షాపు యజమాని చిన్నారి బాలుడికి నిషేధిత పొగాకు సామాగ్రిని విక్రయిస్తుండగా షాపు యజమానిపై జరిమానా విధించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రూపేన్ చక్రవర్తి, పర్యవేక్షకులు మల్లికార్జున్, చండీ దేవి, శ్రీనివాస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




# బంగారు పథకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన ఝరాసంగం విద్యార్థి..!

**ఝరాసంగం, నవంబర్ 25, (జనం సాక్షి) :**

ఉమ్మడి మెదక్ జిల్లా, రాష్ట్రస్థాయి అండర్ 17 కరాటే పోటీల్లో విజయం సాధించి బంగారు పథకాన్ని అందుకొని ఢిల్లీలోని జాతీయ స్థాయికి ఓ విద్యార్థి ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ విద్యార్థి ఇస్మాయిల్ జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తేనావతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రానున్న డిసెంబర్ మాసంలో జాతీయస్థాయిలో జరిగే కరాటే పోటీల్లో పాల్గొని పోటీ పడనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో బంగారు బతుకమ్మ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరాటే మాస్టర్ సిద్దు స్వామి, చందర్ మాస్టర్, శంకర్ మాస్టర్, సతీష్ గౌడ్, తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.



## రైతు మహిళా సంఘం (ఎఫ్‌పిసి) ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వీపనగండ్ల, నవంబర్ 25 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో రైతు మహిళా సంఘం (ఎఫ్‌పిసి) ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. రైతు మహిళా సంఘం ఎఫ్.పి.సి అధ్యక్షురాలు గుంత లక్ష్మి మాట్లాడుతూ..రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి రైతు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, వెంటనే వారికి రసీదు ఇచ్చి రైతు బ్యాంకు అకౌంట్ లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శివమ్మ, మాజీ సర్పంచ్ ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఓరి దాన్ని కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ మధు, రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఎఫ్‌పిసీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



## పంచాక్షరి మహామంత్రం ఏకహం భజన ముగింపు

**మల్దకల్ నవంబర్ 25(జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం 6 గంటల నుండి సోమవారం 6:00 వరకు ఓం నమో శివాయ పంచాక్షరి మహా మంత్రం ఏకాహం తొమ్మిదో సంవత్సరం భజన కార్యక్రమం ముగిసింది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం భక్తుల శ్రేయస్ కై లోక కళ్యాణార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తూమ్ కృష్ణారెడ్డి, వడ్ల కృష్ణమూర్తి, విక్రమ్ సింహారెడ్డి, తంబలి వీరన్న, పాండురంగారెడ్డి, హరి శంకర్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ఉప్పరి గోపాల్, మద్దిలేటి, పూజారి పాండురంగయ్య, తోక బుడ్డన్న, మహానంది, రాధాకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి కార్తీక మాస భక్తులు భజన మండలి వారు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

**గండిడ్ నవంబర్ 25 (జనం సాక్షి)**

గండేడ్ మండల పరిధిలోని రంగారెడ్డి పల్లి వాగు నుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మహమ్మదాబాద్ పోలీసులు పట్టుకునీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సల్కెర్ పేట్ గ్రామానికి చెందిన పెంటయ్య, బైస్పల్లి గ్రామానికి చెందిన దేవయ్యల ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మఖ్తల్ నవంబర్ 25 (జనంసాక్షి)**

వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ పట్టణ కేంద్రంలోని సత్యసాయి మందిరంలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ తాసిల్దార్ సతీష్ హజరారయ్యారు. అనంతరం పిఈటిలు బి. దామోదర్, రమేష్ కుమార్, భాగ్యలక్ష్మి, శ్రీలత, మంజుల, తిరుపతమ్మ, గోపాలమును శాలువా మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించి వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడారంగానికి విశ్రాంత పీఈటి బి.గోపాలం చేస్తున్న సేవ చాలా విలువైనదని ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. పీఈటీలు క్రీడలకు మీరు చేస్తున్న సేవ వెలకట్టలేనిదని, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలకు పంపియాలని క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని తాసిల్దార్ సతీష్ తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన మక్తల్ తాసిల్దార్ సతీష్ ను బి. గోపాలం శాలువా మెమొంటూ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి గోపాలం మాట్లాడుతూ వ్యాయా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతీయ వ్యాయామ విద్య పితామహుడు హరి క్రో బక్ జయంతిని పురస్కరించుకొని భారతదేశమంతట వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరుపుకొని పీఈటీలను సన్మానిస్తారు. భారతదేశంలో 1962 నవంబర్ 25 న ప్రతి సంవత్సరము వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. విద్యార్థుల్లో



భౌతిక నియంత్రణ, క్రమశిక్షణ, శరీరం యొక్క అన్ని భాగాలు వాటి కదలికలు వ్యాయామము వలన జరగాలని, క్రీడలు విద్యార్థుల కండరాలు, ఎముకలు బలపడి మంచి శరీరాన్ని తయారు చేస్తాయని అన్నారు. క్రీడల వలన అందరిలో ఆనందాన్ని నింపుతాయని, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

## ఏఐపీకేఎస్, టియుసిఐ సంఘాలు

**మఖ్తల్ నవంబర్ 25 (జనంసాక్షి)**

కంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని దీనిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి, వనయకుంట, తిరుమలాపుర్, చందాపూర్, ఖానాపూర్, జక్లేర్, పంచదేవపహాడ్, పారేవుల తదితర గ్రామాలలో ఏఐపీకేఎస్, టి యు సి ఐ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు



పాల్పడుతుందని అన్నారు. కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుంది. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం బరితెగించి జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుందని విమర్శించారు. 2016లో నరేంద్ర మోడీ పార్లమెంటులో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదు అని అన్నారు. రైతుల డిమాండ్ ప్రకారం సీటు ప్లస్ 50 పంటలు పెట్టుబడుల ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించడం లేదని అన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలకు భారి గా కోతలు విధించిందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, నాయకులు గోపాల్, పంచాదేవ్ పాడు రాజు, వెంకటేష్, కానాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన భగవద్గీత కంఠస్థ పోటీలు

**మక్తల్ నవంబర్ 25 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని శిరిడి సాయి-సత్యసాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, మలయాళ స్వామి భగవద్గీత భక్తమండలి సభ్యులు కొలిమి రాములు హజరారయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథము భగవద్గీత అని, విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వలన వారిలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందుతాయని అన్నారు. చిన్ననాటి బాలలు భగవద్గీత శ్లోకాలు పఠించడం పూర్వజన్మ సుకృతమని, మహాభాగ్యమని అన్నారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు ఆలపించి చక్కటి ప్రతిభను కనబరిచినారు. భగవద్గీత కంఠస్థ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తేదీ పాలమూరు జిల్లా కేంద్రము విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ పసుపుల భీమేష్, బి.రాహుల్, మూర్తి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పట్ల అంకితభావంతో పని చేయాలి

### మండల విద్యాధికారి జయశంకర్



**ఖిల్లా ఘనపురం నవంబర్ 25 (జనంసాక్షి)**

ఘనపురం మండల కేంద్రంలోని మండల ఎం,ఆర్,సి, కార్యాలయం లో ఉపాధ్యాయుల సమావేశం సోమవరం మండల విద్యాధికారి జయశంకర్ అద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి జయశంకర్ మాట్లాడుతూ..ఉపాధ్యాయులందరు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని, ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం ఇవ్వాలని ప్రధానోపాధ్యలకు సూచించటం జరిగింది. డిసెంబర్ 4నాడు జరుగు నాస్ పరీక్ష ప్రాథమిక స్థాయిలో మూడవ తరగతి వారికి ఉన్నత స్థాయిలో 6, 9, తరగతులు కు ఉంటుంది అని విద్యార్థులకు రోజు తప్పించి రోజు రాగి జావ ఇవ్వాలని విద్యార్థులకు విద్యాప్రమాణాలు పెంచాలని ప్రధానోపాధ్యాయులుకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మి కాంత్, స్థానిక ప్రధానోపాధ్యాయులు కాళిదాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ సమస్య ఉన్నా మహిళలు ధైర్యంగా షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

మహిళలు,ఆడపిల్లలు సమస్య ఉన్నా వెంటనే షి టీం కు సమాచారం ఇవ్వాలని షి టీం పోలీసు బాల్ రాజ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఎం యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట మండలంలోని షేర్నిపల్లి గ్రామంలోని పాఠశాలలో షీటీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ మెసేజ్ సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు,



లేదంటే షీ టీం నెం 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం జరుగుతుందని అన్నారు. షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే ఏ ఎచ్ టి యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుందన్నారు. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు చేపించడం జరుగుతుందనీ. ఇలాంటివి జరగకుండా ఏ ఎచ్ టి యు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగేఅమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, భరోసా సెంటర్ టీమ్ ప్రమీల, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను సమైక్యంగా ప్రతిఘటిద్దాం



**పెబ్బేరు నవంబర్ 25 (జనం సాక్షి)**

26న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని కరపత్రాలను మున్సిపల్ హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా లిసిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజులి మాట్లాడుతూ. అనేక త్యాగాలు రక్త తరుపునతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మారుస్తూ పార్లమెంటులో ఇలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్మిక వర్గానికి గుదిబండలుగా మారుతున్నాయి .కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి శ్రమతో పిడికి హద్దే లేకుండా చేసింది. సుమారు 47 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులు ఈ వెల్ఫేర్ కోడులతో బానిసత్వంలోకి నిట్టబడ్డారు. మోటర్ వర్కర్స్ కు తీవ్రంగా నష్టం కలిగిస్తున్న 2019 ఎంవి యాక్ట్‌ను సవరించాలి. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు మరియు ఇతర ప్రజాసంఘాల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీలు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాములు కృష్ణ బాలయ్య అయూబ్ ఆంజనేయులు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

# వల్లభాపుర క్షేత్రంలో సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తీక వనభోజనాలు

**మఖ్తల్ నవంబర్ 25 (జనంసాక్షి)**

పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ వల్లభాపురం క్షేత్రంలో ఆళ్లగడ్డ వేదవతి శ్రీనివాస్, ఆళ్లగడ్డ శ్రీరాములు సరస్వతి, ఆళ్లగడ్డ లక్ష్మీనారాయణ జయశ్రీ దంపతులచే పసుపుల నది ఒడ్డున ఉసిరి చెట్టు కింద సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. కార్తీకమాసం రోజున వ్రతాలు, అన్నదానాలు చేయడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయని, అందరూ సుభిక్షంగా ఉండాలని,



మేలు చేరగాలని ఈ వ్రతం చేసినట్లు ఆ దంపతులు తెలియజేశారు. వచ్చిన భక్తులు కార్తిక మాసంలో నది స్నానం చేసి, కార్తీకదీపం నదిలో వదిలారు. భక్తులందరూ వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉసిరి చెట్టు కింద కార్తిక వనభోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఫ్యామిలీ, మక్తల్ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, మక్తల్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, నవంబర్ 25 (జనం సాక్షి)**

మానవపాడు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయుడు సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 29 మంది ముఖ్యమంత్రి సహాయా నిధి కి దరఖాస్తు చేసుకోగా,రూ 7లక్షల 62 వేల రూపాయల ను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అల్లంపూర్ నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఖిల్లా ఘనపురం 25 (జనంసాక్షి)**

ఘనపురం మండల కేంద్రంనికి చెందిన పలువురికి సోమవరం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్ది దారులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ అందచేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ప్రజలకు అండగా ఉంటోంది అని ఏమ్మెల్యే మేఘా రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం చేస్తున్నారని ప్రజల మన్నన్నలు పొందుతున్నారని అని అన్నారు.



# కరాటే మాస్టర్ విజయ్‌కు సన్మానం

**పెబ్బేరు నవంబర్ 25 (జనం సాక్షి)**

ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, కరాటే మాస్టర్ విజయ్ ఎన్నికయ్యారు. పెబ్బేరు పురపాలక పరిధిలోని గాంధీ గార్డెన్‌లో సన్మానించారు. సోమవారం బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటన్న గౌడ్, జై గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాటమోని రాజశేఖర్ గౌడ్ పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆడపిల్లలకు ఆత్మ రక్షణ, ఆరోగ్యానికి కుంగ్ ఫూ కరాటే ఎంతో అవసరం అని అన్నారు. యువత చెడు మార్గంలో పోకుండా ఇలాంటి కలలు యుద్ధ విద్యలు నేర్చుకొని భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్, వీరస్వామి, సీనియర్ పాత్రికేయులు పొర్ల రవీందర్ గౌడ్, గోరటి రమేష్, పెద్దిగారి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**మల్దకల్ నవంబర్ 25 (జనంసాక్షి)**



మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. మహబూబ్నగర్ ఏనుగొండ కందూర్ రామ్ రెడ్డి లైన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. 20మంది కంటి శుక్లాలు గుర్తించినట్లు ఆప్తాలమిక్ ప్రమోద్ కుమార్ తెలిపారు. వీరిని మహబూబ్నగర్కు తీసుకెళ్లి అక్కడ కంటి పరీక్షలు చేసి బుధవారం నాడు స్వగ్రామానికి తీసుకువస్తారు. వారికి ఉచితంగా భోజనము రవాణా సౌకర్యం కల్పించారు.

# తెలంగాణ జూనియర్ బాలికల ఖోఖో జట్టు కోచ్‌గా బి.రుప నియామకం

**మక్తల్ నవంబర్ 25 (జనంసాక్షి)**



మండల పరిధిలోని కర్ని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేస్తున్న పిడి బి.రూప తెలంగాణ జూనియర్ బాలికల ఖోఖో జట్టు కోచ్‌గా బి. రూప నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ద్వారా ఆదేశాలు అందినట్లు పిడి బి.రూప తెలిపారు. ఈనెల 26 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ మీరట్‌లో జరుగు జాతీయ స్థాయి జూనియర్స్ ఖోఖో జట్టు కోచ్‌గా బి.రూప ఎంపికై నందులకు పాఠశాల జిహెచ్ వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.



# ఎరువు దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

**పెబ్బేరు నవంబర్ 25 (జనం సాక్షి)**

పెబ్బేరు మండల కేంద్రంలోని పలు వ్యవసాయ ఎరువు దుకాణాలను మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా తనిఖీ చేపట్టారు. కాలం చెల్లిన విత్తనాలు, వ్యవసాయ సాగుపై రైతులకు సకాలంలో సూచనలు సలహాలు ఇవ్వాలని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా దుకాణ సముదాయాలు రెన్యువల్సు అప్డేట్ ఉండాలని అధికారి సూచించారు. నిబంధనలు పాటించకుంటే ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవన్నారు.



## హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులుగా గడిపే చిన్న బాలు ఏకగ్రీవ ఎన్నిక..!

**హుస్నాబాద్ (జనంసాక్షి):**
తెలంగాణ అంబేద్కర్ సంఘం సోమవారం హుస్నాబాద్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన గడిపే చిన్న బాలు ను తెలంగాణ అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శులు తొందూరి ఎల్లన్న,కండె సుధాకర్ ,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బెజ్జంకి బాబు, మండల కార్యదర్శి కోడంజ స్వామి, ఉపాధ్యక్షులు మెరుగు వెంకన్న, హనుమకొండ జిల్లా కో.కన్వీనర్ సాతూరి రాజమౌళి ,నియోజకవర్గ కార్యదర్శి గొర్రె థామస్, కోడముంజ శ్రీను, దేవదాసు తదితరులు హాజరయ్యారు.



## వెన్నెల ప్రమాణస్వీకరానికి తరలిన నాయకులు

**శివ్వంపేట నవంబర్ 25 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథిగా చైర్ పర్సన్ గా ఇటీవల ఎంపికైన వెన్నెల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శివ్వంపేట మండలం నుంచే కాకుండా జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ పదవి ప్రమాణ, బాధ్యతల స్వీకార మహోత్సవానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్, మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, ప్రజా గాయకుడు అల్లిపూర్ రమేష్, సూరారం స్వామి, జనార్ధన్, శంభోని రాజ్ కుమార్ గౌడ్ లు వెన్నెలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## మడేలయ్య స్వామి కళ్యాణానికి హాజరైన కొమ్మూరి

**చేర్యాల నవంబర్ 25 (జనంసాక్షి) :**
చేర్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మడేలయ్య స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట చేసి సోమవారం కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. స్వామివారికి బోనాలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగామ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలు పండి బాగుండాలని మడేలయ్య స్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు.

# కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా సైన్స్ ఫేయిర్

**హుస్నాబాద్ (జనంసాక్షి):**
హుస్నాబాద్ స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోమవారం సైన్స్ ఫెయిర్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్క్లను సొంతంగా తయారు చేసిన ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ కేరళ స్కూల్ లో ఈ విధమైన సైన్స్ ఫెయిర్



నిర్వహించడం అనేది చాలా గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. ఇం దులో దాదాపు 180కి పైగా ప్రాజెక్టులు నిర్వహించడం జరిగిందని ,హార్ట్ సిస్టం గాని, వేస్ట్ మెటీరియల్ ఏ విధంగా ఉపయోగించుకోవాలని సోలార్ సిస్టం గాని ఇలా చాలా రకాల తెలుగు, హిందీ, మ్యాస్, సైన్స్, ఇంగ్లీష్, సోషల్ కి సంబం ధించినవి కంప్యూటర్కు సంబంధించినవి విద్యార్థిని ,విద్యార్థులు వివరిం చారు. ఈ విధమైన సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం ద్వారా పిల్లలకి సైంటిఫిక్ మెథడ్ అభివృద్ధి చెందు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆయిలేని అనిత, వార్డు కౌన్సిలర్ పున్న లావణ్య సదనందం, ప్రిన్సిపాల్ చైర్మన్ రాజేందర్ సెక్రటరీ కరస్పాండెంట్ శైలేందర్ ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 28 మున్సిపల్ దుకాణాలకు వేలంపాట



**తూప్రాన్ నవంబర్ 25( జనం సాక్షి):**
తూప్రాన్ మున్సిపల్ లోని దుకాణ సముదాయాలకు ఈ నెల 28న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ మున్సిపల్ మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాత పుర పాలక కార్యాలయం వద్దనున్న 5 దుకాణాలకు, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న 400 గజాల ఖాళీ స్థలానికి వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ నెల 27 సాయంత్రం 05:00 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు ముందుగా పాత పురపాలక కార్యాలయం ప్రక్కన ఉన్న దుకాణాలకు రూ. 1లక్ష రూపాయల డిడి కమీషనర్ పేరు పైన తీసుకొని పురపాలిక కార్యాలయంలో దరఖాస్తు వెంట జత చేసి ఇవ్వగలరు మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా వున్న 400గజాల ఖాళీ స్థలానికి రూ. 2లక్షలు రూపాయల డిడి కమీషనర్ పేరు పైన తీసుకొని పురపాలిక కార్యాలయంలో దరఖాస్తు వెంట జత చేసి ఇవ్వాలని కోరారు.

# ముదిరాజ్ సంఘం భవనం ప్రారంభోత్సవం

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

**సదాశివపేట నవంబర్ 25(జనం సాక్షి)**
ఇస్మాల్ ఖాన్ పేట గ్రామంలోని ముదిరాజ్ సంఘం కందిగోని పాండి వారు నిర్మించినటువంటి నూతన భవన నిర్మాణ మరియు పూజా కార్యక్రమ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పిట్టల రమేష్, మండల కన్వీనర్ గౌడిచెర్ల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వడిగెపల్లి



నాగరాజు, కార్యదర్శి ప్రభు, కోశాధికారి నీరుడి వెంకటేశం, సంఘ పెద్దలు గోనెరఘు, సత్తయ్య, వడిగేపల్లి యాదయ్య, నాగరాజు, బక్క యాదగిరి, వడ్ల పుష్పమ్మ, జనార్ధన్, సత్యనారాయణ, శ్రీనివాస్, ఆరూర్ అంజన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ



**రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మాధురి**

**సదాశివపేట నవంబర్25 (జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలోనీ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మాధురి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో భోజనశాల, స్టోర్ రూమ్ లను పరిశీలించి, భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారని, విద్యార్థులకు ప్రతిరోజు అందించె భోజనం రుచికరంగా ఉండాలని, మెన్యూ ప్రకారం అందించాలని, రోజు శు భ్రమైన,తాజా కూరగాయలను, గుడ్లను వడ్డించాలని తెలిపారు. అనంతరం గోడౌన్ లో సివిల్ సప్లై లో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరస్వతి, మున్సిపల్ కమిషనర్ ఉమా, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి ఎన్.శంకర్, సివిల్ సప్లై డిఎం కొండలరావు, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మధుకర్ రావు, సిఆర్పి రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కేతకీలో మాజీ డిజిపి దినేష్ రెడ్డి పూజలు

**ఝరాసంగం, నవంబర్ 25(జనం సాక్షి):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా మాజీ డిజిపి దినేష్ రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదామంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణా కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి వారు అభిషేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు, సిబ్బంది శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంటా జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు, స్థానిక ఎస్ఐ నరేష్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కంగ్టి మాల మహానాడు మండల కమిటీ ఏకగ్రీవం

**కంగ్టి నవంబర్ 25(జనం సాక్షి)**
కంగ్టి మాల మహానాడు మండల కమిటీ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణఖే డివిజన్ అధ్యక్షులు విశ్వనాథ్, ఉపాధ్యక్షులు ముత్యాల సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు భీంసేన్, జిల్లా కార్యదర్శి రాజు, పండరి సమక్షంలో మండల మాల మహానాడు కమిటీని నియమించడం జరిగింది. అధ్యక్షులు కొత్తగాని సాయిలు , ఉపాధ్యక్షులు ఎస్ సిద్ధి రాములు,కార్యదర్శి బుతాలే మారుతి, ప్రధాన కార్యదర్శి జుల్లె శంకర్, ట్రెజరర్ గైని పండరి, సభ్యులు గైని భూమయ్య ,భవాని, గైన శంకర్, మల్లొడ్డి లాలు, బస్రెడ్డి, నాగేష్ కంగ్టి మండల సమక్షంలో ఈ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# 38 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమించిన మాజీ ఎమ్మెల్యే అనుచరులు

## జ్యోతి రావు పూలే బీసీ సంఘం

**కృష్ణ నవంబర్ 25 (జనం సాక్షి)**

మండలం ముడుమాల్, దొడ్డి సర్వే నెంబర్ 68లో గత మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి 2014లో ఉమ్మడి మాగనూరు మండలం అసైన్మెంట్ కమిటీలో సభ్యులుగా చేర్పించడం జరిగినది. ఈ విషయంపై కృష్ణ తహసిల్దార్ దయాకర్ రెడ్డికి, వినతి పత్రం జ్యోతి రావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ మఖ్తల్ గ్రామానికి చెందిన వారికి 2014లో అసైన్మెంట్



కమిటీలో మాగనూరు మండలం ఎమ్మార్వో ఆఫీస్‌లో అప్పటి జడ్పిటిసి ఎల్ల లింగమ్మ, అప్పటి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఆనాటి తాసిల్దార్ ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీ సమావేశం జరిగినది. మక్తల్ ప్రాంతాన్ని చెందినవాళ్లు ఆనాటి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అనుచరులుగా ఉన్న కుటుంబ సభ్యులకు సర్వేనెంబర్ 68లో 38 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వడం జరిగినది. కబ్జాలో లేకుండా దొంగ పాసుబుక్కులతో రైతుబంధు మరియు ప్రధానమంత్రి పీఎం కిషన్ అందాజు 30లక్షల రూపాయలు పట్టాదారులు లబ్ధి పొందారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని, మరియు ప్రభుత్వ డబ్బును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్, క్రిష్ణ మండలం కన్వీనర్ కిరణ్ కుమార్ గౌడ్, వెంకటేష్ శ్రీనివాస్, ఆంజనేయులు, కమిటీలు, పాల్గొన్నారు.



## అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, పార్టీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, భరత సింహా రెడ్డి, శివరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలు ఆన్ లైన్‌లో నమోదు

**కృష్ణ నవంబర్ 25 (జనం సాక్షి)**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేసి ప్రక్రియ ప్రారంభం కావడంతో కృష్ణ మండలం తాసిల్దార్ దయాకర్ రెడ్డి మరియు ఎంపీడీవో జానయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్లు ఎస్ యోగానంద్‌కు, ఎనుమెరేటర్స్‌కు సూచించారు.




## స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నరేష్

**నాగర్ కర్నూల్, నవంబర్ 25(జనంసాక్షి):**

స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా ముడావత్ నరేష్ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో మీటింగ్ హాల్లో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్‌లో స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.వాజీద్‌అలీ, కోశాధికారిగా మహేష్ లను ఎన్నుకున్నారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకోనున్నట్లు అధ్యక్షుడు నరేష్ తెలిపారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర అబ్జర్వర్‌గా తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ నుంచి జీ.శ్రీపాల్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అబ్జార్వర్ గా ఫుట్ బాల్ కోచ్ వెంకటరాములు హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో వివిధ మండలాలకు చెందిన కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి రూరల్ నవంబర్ 25 (జనంసాక్షి):**

వసతి గృహ విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కల్వకుర్తి పట్టణంలోని బాలికల గిరిజన వసతి గృహాన్ని తహసిల్దార్ ఇబ్రహీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని బియ్యం, కూరగాయలు,కిరాణా ముడి సరకులతో పాటు వంటలను శూన్యంగా పరిశీలించారు. అనంతరం వసతి గృహంలో విద్యార్థులు అనారోగ్యం పారిన పడకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంట వసతిగృహం వార్డెన్ సిబ్బంది ఉన్నారు.



## జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం డాక్టర్ ప్రేమ్ కుమార్

**మల్దకల్ నవంబర్ 25 (జనం సాక్షి)**

జర్నలిస్ట్లలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వాన్నికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటు,నిజానిజాలను చెరవేస్తున్నా మీడియాపై దాడి చెయ్యడం అంటే మనమీద మనమే దాడి చేసుకుంటున్నట్లు అని, దాడి ఎంత మాత్రం సమంజసం కాదని,వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపే అధికారం,భాధ్యత మీడియాపై ఉందని, అలాంటి సమయాల్లో వారిని బెదిరించడం,వారిపై దాడి చేయడం సరికాదని, మీడియాపై దాడి చేయడం అంటేమన మీద మనమే దాడి చేసుకున్నట్లు అని ఇలాంటి చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా సభ్య సమాజానికి మంచిది కాదని డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.



## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత

**వీపనగండ్ల నవంబర్ 25 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాణి తెలిపారు. తూముకుంట వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా ఇసుక తరలించేందుకు జె.సి.బి తో రెండు ట్రాక్టర్ల కు ఇసుక వేస్తుండగా పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్లు జె..సి.బి ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. జరిమానా నిమిత్తం తహసిల్దార్ ముందు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇసుక అవసరమైన వారు అనుమతి తీసుకోవాలని తెలిపారు.

## సిసి కుంట ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



పేదల తిరుపతి కురుమూర్తి స్వామి దర్శనానికి వెళ్తున్న బిజెపి కార్యకర్తను సీసీకుంట ఎస్ఐ అనుచిత వ్యాఖ్యలు చేస్తు, దురుసుగా ప్రవర్తించ డమే కాకుండా ఇష్టానుసారంగా కర్రతో చితకబాదారని, స్టేషన్ కు వచ్చిన బాది తులపట్ల కూడ దురుసు గా ప్రవర్తిస్తున్నా ఎస్సై పై పోలీస్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి సోమవారం జిల్లా ఎస్పినీ కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్పీని కలిసిన వారిలో మాజీ కౌన్సిలర్ పాండురంగారెడ్డి, పార్టీ నాయకులు అచ్చు గట్ల అంజయ్య, దేవరకద్ర అసెంబ్లి కన్వీనర్ కుర్వరమేష్, తదితరులు ఉన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపీడీఓకు వినతి

**నర్వ (జనంసాక్షి):**

నర్వ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో నిన్న మండల పరిధిలో గల అన్ని గ్రామాల కార్మికులు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణి పథకంలో నిరుపేదలైన మాకు ఇండ్లు మంజూరి చేసి, మాకుటుంబాలకు ఆర్థిక తొడ్పాటు చేయగలరని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్మిక అధ్యక్షులు, రామచంద్రయ్య ప్రధాన కార్యదర్శి నర్సిములు గౌడ్, వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

# డివిజన్ సాధనే లక్ష్యంగా ప్రజా సంకల్ప దీక్ష

**ఆకునూరులో జేఏసీ కరపత్రాలు ఆవిష్కరణ**

**చేర్యాల నవంబర్ 25 (జనంసాక్షి):**
చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యంగా ప్రజా సంకల్ప దీక్ష చేస్తున్నట్లు జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్, జేఏసీ గ్రామ కన్వీనర్ వెలుగల రఘువీర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ అందె నాని, జేఏసీ గ్రామ కో కన్వీనర్ ఆకుల రాజు గౌడ్ లు తెలిపారు. సోమవారం ఆకునూరు గ్రామంలో దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అస్తిత్వాన్ని కోల్పోయిన చేర్యాలకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం



చేర్యాల పాత నియోజకవర్గం పునరుద్ధరణ, రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యంగా ఈనెల 30వ తేదీన ప్రజా సంకల్ప దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, ప్రతీ ఇంటి నుంచి ఒకరు హాజరై ఆకాంక్షను తెలియజేస్తూ దీక్షను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జంబుల వెంకటరెడ్డి, మండేపల్లి సమ్మయ్య, రణం శ్రీకాంత్, సుర సంపత్, అమరగొండ మల్లేష్, కడుదూరి వీరయ్య, మెంటే ఉపేందర్, సుంకరి వీరయ్య, శిగుళ్ల బాలరాజు, గాజుల సత్యం, గూడ లింగం, పెద్దముత్తని చంద్రం, బోయిని రాజు, కడారి కనకయ్య, కడారి నరేష్ , కోయినేని శంకరయ్య, తాటికొండ రాజయ్య, సిరిగిరి రాజు పాల్గొన్నారు.



## దర్గా వద్ద గ్రంథాలయ చైర్మన్ ప్రత్యేక ప్రార్థనలు

**రాయికోడు, నవంబర్ 25 (జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని జిల్లా పరిషత్ కార్యాలయ వెనుకలోగల దర్గా వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తమ ముక్కులను చెల్లించుకున్నారు. జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన దుర్గ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వైద్యనాథ్ పటేల్, న్యాయవాది రిషికేష్, ఖాదర్, తదితరులు ఉన్నారు.



## 47 ఏళ్లకు ఒక్కటైనారు

**కోహీర్, నవంబర్ 25(జనంసాక్షి):**
కోహీర్ ప్రభుత్వోన్నత పాఠశాలలో 1977లో పదోతరగతి చదివిన విద్యార్థులు ఒకచోట చేరారు. సుదీర్ఘ విరామం తరువాత కలుసుకొన్న చిన్ననాటి మిత్రులు ఎంతో ఆత్మీయతతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కలిసి బోజనాలు చేశారు. కలిసి విద్య నేర్పిన గురువు చావిడి జగన్నాథ్ రెడ్డిని పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. చిన్ననాటి మిత్రులను ఒక్క చోటికి చేర్చడంలో మిలటరీ ఇంజినీరింగ్ సర్వీసులో పనిచేసి పదవీ విరమణ చేసిన కె బి రవీందర్, రాచయ్య ప్రధాన భూమిక పోషించారు.



## శ్రీ స్వయంభూ క్షేత్రంలో విశ్వకర్మ మహాయజ్ఞం..!

**న్యాల్ కల్, నవంబర్ 25, (జనం సాక్షి) :**
పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ విశ్వకర్మ మహాయజ్ఞ మహోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రీ విశ్వకర్మ స్మార్త సంఘం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయక క్షేత్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విశ్వకర్మ భక్తులు వందల సంఖ్యలో పాల్గొని "విశ్వకర్మ మహా యజ్ఞం మహోత్సవాన్ని" భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ అవధూతగిరి మహారాజ్, శ్రీ కుమారస్వామి, తదితర మఠాధి, పీఠాధిపతులు హాజరై భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. మహా ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం భక్తులు కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాలతో పాటు కర్ణాటకలోని బీదర్ కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకున్నారు.



## స్వయంభూను దర్శించుకున్న మాజీ డీజీపీ దీనేష్ రెడ్డి

**న్యాల్ కల్, నవంబర్ 25, (జనం సాక్షి):**
ప్రఖ్యాత రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకున్ని మాజీ డీజీపి దీనిష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కార్తీక మాసం పర్వదినం సందర్భంగా సోమవారం మధ్యాహ్నం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వయంభూను దర్శించుకున్న వారిలో జహీరాబాద్ గ్రామీణ వలయాదికారి జక్కుల హనుమంతు, భక్తులు ఉన్నారు.




## పాఠశాల ఆవరణ పచ్చదనంతో ఉండాలి

**చిన్నశంకరంపేట: నవంబర్ 25 (జనంసాక్షి)**
తాను సంపాదించిన దానిలో కొంతమేరకు ఆర్థిక సాయం చేయాలన్న తప్పడంతో సొంత గ్రామమైన ఖాజాపూర్ కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో 24 కొబ్బరి చెట్లను పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ అక్బర్ బహూకరించి పాఠశాల ఆవరణలో సోమవారం నాటించారు. పాఠశాల పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, కమ్మరి ప్రభాకర్, దిడి. యాదగిరి, బాచుపల్లి పాండు, ఆర్పిఎం రాములు, శ్రీనివాస్, లియాకత్, పి. శ్యాముల్లు, బెస్త శ్రీనివాస్, మన్నే పోచయ్య, నరసయ్య, పోచయ్య, మహమ్మద్ అఖిల్, మహ్మద్ యూసుఫ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రశాంత్, శ్రీనివాస్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ వెన్నెల పదవి స్వీకారానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

**చిన్న శంకరం పేట నవంబర్ 25 (జనం సాక్షి)**
హైదరాబాద్లోని మాదాపూర్‌లో తెలంగాణ సాంస్కృతిక వారధి ప్రధాన కార్యాలయంలో డాక్టర్ జి వెన్నెల గారి పదవి స్వీకార ప్రమాణోత్సవానికి చిన్న శంకరంపేట కాంగ్రెస్ నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతురాజు జనార్ధన్, ఎల్ మోహన్ నాయక్, శంభుని రాజ్ కుమార్ ,సూరారం స్వామి, రాజు, మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మల మైసయ్య తదితరులు పాల్గొన్నారు




## చేర్యాలలో ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

### మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య

**చేర్యాల నవంబర్ 25 (జనంసాక్షి):**
చేర్యాల మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో సోమవారం ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..అపార్ నిర్దేశించిన 100 రోజుల్లోపు పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, న్యాస్ కు సంబంధించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు ఆధారంగా ఏబీసీ గ్రూపులుగా విడదీయాలని, సీ గ్రూపు వారికి ప్రత్యేక బోధన నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం గూర్చి మాట్లాడుతూ వంటశాల, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని వారానికి మూడుసార్లు కోడిగుడ్లు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి చెరువులో చేప పిల్లలను పెంచాలి

### మాజీ ఎమ్మెల్యే తుంకుట నర్సారెడ్డి

**తూప్రాన్ నవంబర్ 25( జనం సాక్షి):**
చేపల పెంపకం మత్స్య సహకార సంఘాలకే పరిమితం కాకుండా ప్రతి చెరువులో చేప పిల్లలను పెంచాలని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు, సోమవారం రోజు మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణతో కలిసి తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి, మత్స్య శాఖ డైరెక్టర్



గడప దేవేందర్‌లు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలని సూచించారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడానికి చేపలు దోహదపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలకు మరింత న్యాయం చేయాలని చేతి పిల్లలు పంపిణీ చేస్తున్నమన్నారు, చేపలు అమ్ముకోవడానికి పోలిక వస్తువులు ఏర్పాటు చేస్తున్నమన్నారు, మత్స్య సంపద, పశు పోషణ, కోళ్ల పెంపకం పై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు, లోన్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లతో మాట్లాడుతామన్నారు, మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, ఎలక్షన్ రెడ్డి,భూమురెడ్డి, మత్స్య శాఖ ఏడి మల్లేశం, మత్స్యశాఖ జూనియర్ అసిస్టెంట్ నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ కౌన్సిలర్లు శ్రీశైలం నారాయణ గుప్తా భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో కార్తీక వనభోజనాలు

### హాజరైన కలెక్టర్ ,అదనపు కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 25( జనం సాక్షి)**
సంగారెడ్డి కలెక్టర్‌లోని ఫ్రీడమ్ పార్కులో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. డిఆర్డిఏ పిడి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్‌లు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి కార్తీక వనభోజనాలలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పాల్గొని భోజనం చేశారు. ఉద్యోగులలో స్నేహభావం పెంపొందడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**హత్నూర,నవంబర్ 25 (జనం సాక్షి)**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల వనరుల కేంద్రంలో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో మూఢనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 85 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారని వారు చెప్పారు. తెలుగు భాషా విభాగంలో కొన్యాల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు,ఇంగ్లీషు భాషా విభాగంలో సిరిపుర జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారని వారు తెలిపారు. పోటీలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఏవీఆర్ ఫౌండేషన్ ద్వారా బహుమతులు అందజేశారు. అర్హత సాధించిన విద్యార్థులు ఈ నెల 28న జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని వారు చెప్పారు. కార్యక్రమంలో సిరిపురం మాజీ సర్పంచ్ నరేందర్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.



# మున్సిపల్ భవన నిర్మాణానికి భూమి పూజ



**జోగిపేట్ నవంబర్25( జనం సాక్షి)**
ఆరు కోట్లతో నిర్మించబోయే అందోల్ జోగిపేట మున్సిపల్ భవననిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు చిట్టిబాబు డాకురి శివశంకర్‌లు మాట్లాడుతూ అందోల్ జోగిపేట మున్సిపల్ ఏర్పడిన నాటినుండి మున్సిపల్ కార్యాలయం అద్దె భవనాలలో నడుస్తుందని ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో మోడల్ భవన నిర్మాణానికి ఆరు కోట్లు మంజూరు అయ్యాయి. జిల్లాలో ఎక్కడ లేని విధంగా అన్ని హంగులతో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. భవన నిర్మాణం పనులను ఆర్విఎం కన్స్ట్రక్షన్స్ ద్వారా ఈ పనులను నిర్మించ పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, చైర్మన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు డాకూరి శివశంకర్, చిట్టిబాబు సురేందర్ గౌడ్, రంగ సురేష్, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ ,నాని, దుర్గేష్, సత్యం, లక్ష్మణ్, హరికృష్ణ గౌడ్, కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్లు సందీప్ రెడ్డి, మనీషా రెడ్డిలు పాల్గొన్నారు.

# ఇద్దరికీ ఐదేళ్లు జైలు శిక్ష

### రూ. 25000 వేల చొప్పున జరిమానా

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 25( జనం సాక్షి )**
ఓపియం డ్రగ్స్ కేసులో సంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి ఇద్దరికీ ఐదేళ్ల జైలు శిక్ష రూ. 25000 వేల చొప్పున జరిమానాను విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే 2016 సంవత్సరములో పటాన్చెరువు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఓపియం అమ్మకాలు జరుపు ఇద్దరూ పట్టుబడ్డారు. పఠాన్ చెరువుకు చెందిన గొల్ల రమణ, రవీందర్ యాదవ్ లపై అప్పటి సీఐ రఘునాథరెడ్డి కేసు నమోదు చేశారు. 2016లో నమోదైన ఈ కేసులో సోమవారం సంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి ఇద్దరికీ ఐదేళ్లు జైలు శిక్ష రూ. 25 వేల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఐదేళ్ల జైలు శిక్ష విధించడంతో కోర్టు కానిస్టేబుల్ నందు సింగ్ ఇద్దరినీ జైలుకు తరలించారు. డ్రగ్స్ కేసులో నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు చేపట్టినటువంటి ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలా సన్ రెడ్డి,సంగారెడ్డి మెదక్ డిప్యూటీ కమిషనర్ హరి కిషన్ అభినందించారు.



# ప్రజావాణిలో 80 అర్జీలు

ప్రజా ప్రతినిధులను సంప్రదించి వారి ఈజిఎస్ పనులు ప్రారంభించాలని సూచించారు. ఇక ఈ నెల 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లో రైతు సదస్సు నిర్వహణ, 30 న భారీ సభ నిర్వహణ, ఈ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలచే 150 పైగా స్టాల్ లు ఏర్పాటు చేసి ఆధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలు ప్రదర్శనలు, లైవ్ డెమోలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్టాల్ ఇన్చార్జి డిఎఫ్ఓ ఉంటారని, డిఆర్ఓ సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారని, అదనపు కలెక్టర్ లు పర్యవేక్షణా చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, జడ్పీ సీఈవో వెంకట రెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు సహకరించండి

గౌడ సంఘ భవన కు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని ఆయన ఎమ్మెల్యేకు కోరారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో ఈత తాటి చెట్ల పెంపకం కోసం 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని లేనిచో కొని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పాపన్న విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి ఏర్పాటు చేసే విధంగా కృషి చేద్దామని గౌడ కులస్తుల గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్,నారాయణఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నరసింహా గౌడ్, అధ్యక్షులు భూమా గౌడ్, సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కొల్చారం పీహెచ్‌సి తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్‌వో

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనం సాక్షి):**
కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నర్సాపూర్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సృజన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మందుల గదిని, ల్యాబ్ రూమును తనిఖీ చేశారు. దీనితోపాటు నేషనల్ ప్రోగ్రామ్స్ మీద రివ్యూ, గర్భిణీ స్త్రీల పరీక్షలను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఎంపి హెచ్ఈఓఎస్ మదన్ మోహన్, పిహెచ్ఎన్ ఏసు మని, హెల్త్ సూపర్వైజర్ మార్తా, ఫార్మసిస్ట్ సరిత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్ మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# రూ:2 లక్షల సీఎం సహాయనిధి అందజేత

**న్యాల్ కల్, నవంబర్ 25 (జనం సాక్షి) :**
మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామానికి చెందిన అంజుమ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి రూ:2 లక్షల మీద ఎమ్మెల్యే మాణిక్ రావు చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్, ఇమ్రాన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.